GROUP - A

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

(16వ శాసనసభ ఐదవ సమావేశం)

2026వ సం॥ ఫిబ్రవరి, 23వ తేది, సోమవారం

వాగ్రూపమున అడుగబడు ప్రశ్నల జాబితా

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**(FIFTH SESSION OF 16TH LEGISLATIVE ASSEMBLY)**

## List of Questions for Oral Answers

**Monday, the 23rd February, 2026**

**61.**

## మొంధా తుఫాను వల్ల పంట నష్టం

**1153** - సర్వశ్రీ పితాని సత్యనారాయణ, అరిమిల్లి రాధాకృష్ణ, నిమ్మకాయల చినరాజప్ప, కాగిత కృష్ణప్రసాద్ :- హోంశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) మొంధా తుఫాను కారణంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో నష్టపోయిన పంటల వివరములు ఏమి;

(ఆ) రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమి?

**61.**

## CROP LOSS DUE TO MONTHA CYCLONE

**1153**- Sarvasri Pithani Satyanarayana, Arimilli Radhakrishna, Nimmakayala China Rajappa, Kagitha Krishnaprasad:- will the MINISTER FOR HOME be pleased to state:

(a) the details of the crops damaged due to Montha cyclone in various districts of the State and

(b) the measures taken by the Government to support farmers?

**62.**

## అవ్యవస్థీకృత రంగ కార్మికుల సంక్షేమం

**1437**- డా.వాల్మీకి పార్థసారథి:- కార్మిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం అవ్యవస్థీకృత రంగంలో పనిచేస్తున్న వారి వివరములు ఏమి, వారి సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలు ఏమి;

(ఆ) ప్రభుత్వ భవన నిర్మాణ పనులలో పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల వివరములు ఏమి;

(ఇ) ఉపాధి అవకాశాల్లో రాష్ట్ర కార్మికులకు ఇవ్వబడుతున్న ప్రాధాన్యత ఏమి?

**62.**

## WELFARE OF WORKERS OF UNORGANISED SECTOR

**1437**- Dr. Valmiki Partha Sarathi:- will the MINISTER FOR LABOUR be pleased to state:

(a) the details of persons working in unorganized sector currently in the State the steps being taken for their welfare;

(b) the details of the workers from Andhra Pradesh and other States engaged in the construction works of Government Buildings and

(c) the priority being accorded to State workers in employment opportunities?

63.

## కేజీబీవీ పాఠశాలలు

**1210** - సర్వశ్రీ కూన రవికుమార్, కె.మురళీమోహన్:- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) కేజీబీవీ (కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయ) పాఠశాలలు ఏచట్టం ద్వారా స్థాపించబడ్డాయి;

(ఆ) ఆ పాఠశాలల్లో బోధనేతర సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు మరియు బోధనా సిబ్బంది ఏ ప్రాతిపదికన నియమించబడ్డారు, ఆ వివరములు ఏమి;

(ఇ) వారికి టైమ్ స్కేల్ అమలు చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నదా, మరియు ఎప్పటి నుంచి అమలు చేస్తారు;

(ఈ) ఆ పాఠశాలల్లో ఏ స్థాయి వరకు విద్య అందిస్తున్నారు, ఇంటర్మీడియట్ తరగతులు కూడా నిర్వహిస్తున్నారా;

(ఉ) ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాల్స్ మరియు జూనియర్ లెక్చరర్ల జీతాల వివరములు ఏమి;

(ఊ) కేజీబీవీల్లో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు టి.జి.టి ల జీతం ఎంత, వారికి జీతాలు చెల్లించడానికి అనుసరిస్తున్న ప్రమాణాలు ఏమి?

64.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల బకాయిలు

**1399**- సర్వశ్రీ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, మత్స్యరాస విశ్వేశ్వర రాజు, బి.విరూపాక్షి:- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) జూన్, 2019 నాటికి రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ (ప్రస్తుత ప్రీ, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌లు) బకాయిలు ఎంత;

(ఆ) జూన్, 2024 నుండి ఇప్పటివరకు ప్రభుత్వం చెల్లించిన మొత్తం బకాయిలు ఎంత, ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటి వివరములు మరియు మిగిలిన బకాయిలను ప్రభుత్వం ఎప్పటిలోగా చెల్లిస్తుంది;

63.

## KGBV SCHOOLS

**1210** - Sarvasri Koona Ravikumar, K.Murali Mohan:- will the MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) the Act under which the KGBV (Kasturba Gandhi Balika Vidyalaya) Schools were established;

(b) the basis on which the non-teaching staff, Headmasters and teaching staff were appointed in those schools and the details thereof;

(c) whether the Government intends to implement the time scale for them and by when it will be implemented;

(d) the level upto which, education is being given in those schools;whether Intermediate classes are also being conducted;

(e) the details of salary of Principals and Junior lecturers working in Government Junior Colleges;

(f) the salary of Headmasters and TGTs working in KGBVs and the criteria on which the salary is being paid to them?

64.

## DUES OF POST METRIC SCHOLARSHIPS

**1399**- Sarvasri Buchepalli Siva Prasad Reddy, Matsyarasa Visweswara Raju, B. Virupakshi :- will the MINISTER FOR SOCIAL WELFARE be pleased to state:

(a) the total amount of arrears of fees reimbursement (Presently Pre and Post Metric Scholarships) pending in the State as on June, 2019;

(b) the total amount of arrears paid by the Government from June 2024 to till date and the details of those still pending and by when the Government will clear the remaining dues;

(ఇ) 2019-24లో ఈ పథకం క్రింద నిధులు త్రైమాసిక ప్రాతిపదికన సకాలంలో విడుదల చేశారా, అయినచో, వాటి వివరములు ఏమి?

(c) whether the funds under the said scheme were released in a timely manner on a quarterly basis during 2019-24, if so, the details thereof?

65.

## విజయనగరం వద్ద ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల

1159- శ్రీమతి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు:- మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) విజయనగరంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవన నిర్మాణానికి గతంలో ఏదైనా మొత్తం మంజూరు చేమబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ వివరములు మరియు ఆ కళాశాల నిర్మాణ పనుల స్థితి ఏమి;

(ఇ) అది ఎప్పటిలోగా పూర్తవుతుంది?

65

## GOVERNMENT POLYTECHNIC COLLEGE AT VIZIANAGARAM

1159- Smt. Pusapati Aditi Vijayalakshmi Gajapathi Raju:- will the MINISTER FOR HUMAN RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) whether it is a fact that any amount sanctioned earlier for the construction of Government Polytechnic College building at Vizianagaram;

(b) if so, the details thereof and the status of the construction work of the said college and

(c) at what time it will be completed?

66.

## యనమదుర్రు డ్రెయిన్

1453 - శ్రీ పులపర్తి రామాంజనేయులు:- జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) 100 సంవత్సరాల పురాతనమైన యనమదుర్రు డ్రెయిన్ యొక్క శిథిలావస్థలో ఉన్న కాలువ ప్రవేశ మార్గాలను పునర్నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయినచో, ఆ వివరములు ఏమి?

66.

## YANMADURRU DRAIN

1453- Sri Pulaparthi Ramanjaneyulu:- will the MINISTER FOR WATER RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) whether there is any proposal to reconstruct the dilapidated Inlets of the 100 year old Yanamadurru Drain;

(b) if so, the details thereof?

67.

## పైడిమెట్ట ఎత్తిపోతల పథకం

1231- శ్రీ ముప్పిడి వెంకటేశ్వర రావు:- జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) తూర్పుగోదావరి జిల్లాలో కొవ్వూరు నియోజకవర్గంలోని పైడిమెట్ట ఎత్తిపోతల పథకం 2019-2024 మధ్యకాలంలో నిర్లక్ష్యం కారణంగా శిథిలావస్థ స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా;

67.

## PAIDIMETTA LIFT IRRIGATION SCHEME

1231- Sri Muppidi Venkateswara Rao:- will the MINISTER FOR WATER RESOURCES DEVELOPMENT be pleased to state:

(a) whether it is a fact that Paidimetta Lift Irrigation scheme in Kovvuru Constituency of East Godavari district is in a dilapidated condition due to negligence during 2019-2024;

(ఆ) పైడిమెట్ట ఎత్తిపోతల పథకంలోని పైపులైన్లకు సరైన మరమ్మతులు చేయకపోవడం మరియు పనిచేయని ట్రాన్స్‌ఫార్మర్ల వలన ఆయకట్టు ప్రాంత రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరు పథకానికి మరమ్మతులు చేపట్టడం ద్వారా బాధిత రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏవి;

(ఈ) మరమ్మతు పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారు మరియు ఆ వివరములు ఏమి?

(b) whether it is also a fact that farmers under the Ayacut area of the Paidimetta Lift Irrigation scheme are incurring severe losses due to lack of proper repairs to the pipelines and non-functional transformers;

(c) if so, the steps being taken by the Government to support the affected farmers by undertaking repairs to the said scheme;

(d) by when the repair works will be completed and the details thereof?

**68.**

**సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం**

**1286** - శ్రీ చిర్రి బాలరాజు:- హోం శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) సామాజిక మాధ్యమాలలో తప్పుడు ప్రచారం చేసే వారిని కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టాలను రూపొందించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఆ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమి?

**68.**

**FALSE PROPAGANDA IN SOCIAL MEDIA**

**1286**- Sri Chirri Balaraju:- will the MINISTER FOR HOME be pleased to state:

(a) whether there is any proposal with the Government to enact special laws to punish severely those who spread false propaganda on Social Media; and

(b) if so, the steps being taken by the Government in this regard?

**69.**

**చీరాల నియోజకవర్గంలో వస్త్ర పరిశ్రమ**

**1144** - శ్రీ మద్దులూరి మాల కొండయ్య:- వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) చీరాలలో చేనేత మరియు వస్త్ర శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) చేనేత ఉత్పత్తుల పై జి.ఎస్.టి (వస్తువులు మరియు సేవల పన్ను) విధింపు వలన చేనేత కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, జి.ఎస్.టి మినహాయింపుకు ఏదైనా కార్యాచరణ ప్రణాళిక రూపొందించబడినదా; లేనిచో, అందుకు గల కారణములు ఏమి;

(ఈ) చేనేత రంగాన్ని ఆదుకొని, పునరుద్ధరించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

**69.**

**TEXTILE INDUSTRY IN CHIRALA CONSTITUENCY**

**1144**- Sri Madduluri Mala Kondaiah:- will the MINISTER FOR BACKWARD CLASSES WELFARE be pleased to state :

(a) whether the Government is contemplating to setup a Handloom and Textile training centre in Chirala;

(b) whether it is a fact that many handloom weavers are facing hardships due to imposition of GST (Goods and Service Tax) on Handloom products;

(c) if so, whether any action plan has been formulated for exemption of GST; if not, the reasons therefor and

(d) the steps being taken by the Government to support and revive the Handloom Sector?

70.

## ఉంగుటూరు నియోజకవర్గంలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు నూతన భవనాలు

**1230-** శ్రీ పత్సమట్ల ధర్మరాజు:- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ఉంగుటూరు నియోజకవర్గంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలు శిథిలావస్థ స్థితిలో ఉన్న విషయం వాస్తవమేనా;

(ఆ) పాత సంక్షేమ వసతి గృహాల స్థానంలో నూతన భవనాలను నిర్మించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఇ) అయినచో, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

అమరావతి — ప్రసన్న కుమార్ సూర్యదేవర
20.02.2026 — సెక్రటరీ-జనరల్, శాసనవ్యవస్థ

70.

## NEW BUILDINGS FOR SOCIAL WELFARE HOSTELS IN UNGUTURU CONSTITUENCY

**1230-** Sri Patsamatla Dharmaraju:- will the MINISTER FOR SOCIAL WELFARE be pleased to state:

(a) whether it is a fact that social welfare hostels in Unguturu Constituency are in dilapidated condition;

(b) whether there is any proposal to construct new buildings in place of old welfare hostels;

(c) if so, the steps taken by the Government in this regard?

Amaravati — **PRASANNA KUMAR SURYADEVARA**
20.02.2026 — Secretary-General to Legislature

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati